
# ముమ్ముడాంబిక

❋

రచన:

శ్రీ పేరిచర్ల రామకృష్ణరాజు



(రచయిత)

బాలభానుని అరుణ కిరణాలు ప్రకాశించడంతో ఆ పుష్ప వనం వింత అనుభూతిని పుట్టిస్తున్నది. నాట్య కళా శాస్త్రంలో మయూరి కన్యల్లా 'పూ లతలు' ఉల్లాసంగా ఊగుతున్నాయి.

తుమ్మెదలు చేస్తున్న 'ఝుం-ఝుం' అను నాదం చెవులకు వింతగా వినిపిస్తుంది. గాలికి ఊగుతున్న పూవుల కదలిక నాట్యంలో భామలు శిరస్సులు కదలించే భంగిమలా ఉంది.

పుష్పవనం మధ్య నుంచి వయ్యారంగా నడుస్తుంది; తాకితే కంది పోయేటంతటి మతిమెత్తని రాజకన్య.... రెండు పిరుదులను వయ్యారంగా తాకుతున్నాయి. పొడవాటి నల్లటి శిరోజాలు. పాలమీగడ లాంటి వస్త్రాలలో ఆమె దేవకన్యలను తలదన్నేటట్లున్నది.

''అమ్మగారూ!''

తల త్రిప్పి చూసింది ఆ కన్య. ఆయసంతో పరుగున వస్తున్న చెలికత్తె!

'ఏమిటి విశేషం?' అన్నట్లు కళ్ళతో సైగ జేసింది ఆ రాజకన్య.

''శుభవార్త అమ్మగారూ! జీవితంలో ప్రతి కన్య కోరుకునే సుందర స్వప్నం.''

''ఏమిటి, ''ఆ సుందర స్వప్నం! నా మనస్సును ఉర్రూత లూగించక, వేగిరముగా చెప్పవే మల్లీ!....''
పూవులంటే ఇష్టమున్న ఆమె తన ప్రియ దూతికలకు పుష్ప నామములు పెట్టినది. ఈ ప్రియ దూతిక పేరు మల్లిక.

''మీ తండ్రిగారు మీకు వివాహము నిశ్చయించినారు.''

''ఎంత తీయటి వార్త మోసుకొచ్చావు .. ఎవరే ఆ వరుడు?'' ఆ కన్య మల్లికను ఒక్కసారి కౌగిలించుకున్నది.

''కాకతీయ ప్రభువుల ఏకైక కుమారుడు రుద్రమ దేవుడు.''

ఆమె చెక్కిళ్ళు కెంపుల్లా ఎర్రబడ్డాయి. రవంతసేపు ఆలస్యం చేయలేదు. తన మెడలోని ముత్యాలహారాన్ని ప్రియదూతిక కంఠసీమను అలంకరించినది. ఎవరికీ దక్కని అదృష్టం తనకు దక్కిందని ఎంతో మురిసి పోయింది. ఆమె పిచ్చిగా వనమంతా కలయదిరిగింది. మకరందాన్ని ఆరగిస్తున్న తుమ్మెదలు వింత అనుభూతిని పుట్టిస్తూ ఆకాశమున కేగినవి.

ఆ రాజకన్య నామము ముమ్మడాంబికాదేవి.

* * *

నుదుట కల్యాణ తిలకము. చెక్కిట చుక్క, శరీరము నిండా మోయలేని వజ్ర, కనక ఆభరణాలు. ముమ్మడాంబికాదేవి సిగ్గుతో తల దించుకుని వుంది. దీపపు కాంతులు ఆభరణములపై పడి వింత కాంతులను పుట్టిస్తున్నాయి. తారలమధ్య విహరిస్తున్న పూర్ణిమవలె వుంది ఆమె.

ముత్తయిదువులు ఆమెను అతి సున్నితముగా లోనికి త్రోసి బయట గడియ వేసినారు.

హఠాత్ పరిణామానికి ముమ్మడాంబికాదేవి రవంత భయపడినది. మీనాకృతిగ వున్న ఆమె నేత్రాలు ఆ గదిని పరీక్షించినాయి. వజ్రకిరీటిధారియైన తన ఇష్టుడు, దైవము భర్త రుద్రమదేవుడ్ని చూసి ఆమె కనుపాపలు రెపరెపలాడాయి.

రుద్రమదేవుడు ముమ్మడాంబికను సమీపించాడు ... ఆమెకు మనస్సులో ఆనందముగా వున్న రవంత బెరుకు తనము చోటు చేసుకున్నది.

తొలి రాత్రి అనుభవము కదా ... !

"ఏకాంత సమయంలో బిడియపడుట అతివల లక్షణము కాదు."

'ఎంత మధురముగా మాట్లాడుచున్నారు. ఆ గొంతులో గంభీర్యము లేదు. మధురత్వము కొట్టొచ్చినట్లు అగుపించుచున్నది. ఏమిటో తెలియకు, తనకంటె తన నాథుడే అందముగా అగుపించుచున్నారు.' మనస్సులో అనుకుంది ముమ్మడాంబికాదేవి.

"దేవీ !"—రుద్రమదేవుడు.

కొండరాళ్ళపై ప్రవహిస్తున్న నీటి ఉరకల శబ్దంలా వుంది అందంగా ఆ పిలుపు.

ముమ్మడాంబిక నెమ్మదిగా తలెత్తి చూసినది.

"దేవీ !" రుద్రమదేవుడు ముమ్మడాంబికను దగ్గరకు తీసుకున్నాడు.

ఎంత మధురం ...తొలి రేయి అనుభవం ఇంత మధురముగా వుంటుందని కలలో కూడ వూహించలేదు.

నీలాకాశంలో 'నెల వంక' ఒక్కసారి సిగ్గు పడింది.

Phone : 26065 TEL : SANTHI STAR

Santhi Diamonds

*Prop* : B. K. N. KANNAN

37, Big Sowrastra Street, TIRUCHIRAPALLI – 620 008.

శాంతి వజ్రములు

మేము అత్యుత్తమమైన ఒకర్ లీన్ స్టార్ డబుల్ కటింగ్

శాంతి స్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్నిచ్చే రీతిగా

తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మా దొక ప్రత్యేకత.

రుద్రమదేవుడు వజ్రకిరీటాన్ని శిరస్సు నుంచి తొలగించాడు. కిరీటంలో అంతవరకు దాగివున్న కేశపాశము వీడి బయటకు తొంగి చూశాయి.

"ఎంత పొడవాటి శిరోజాలు....పురుషులకు పొడవాటి శిరోజాలు వుండటం ఆశ్చర్యంగా వుంది. అందునా తన నాథునకు....' ముమ్మడాంబిక తన అనుమానాన్ని మనస్సులో వ్యక్తపరుచుకుంది.

ఆమె మనోభావమును గ్రహించిన రుద్రమదేవుడు "మా వంశములోని పురుషులకు శిరోజాలు పొడవుగా ఉంటాయి. నీ మనస్సునకు వేరే ఆలోచనలకు తావివ్వకు."

తన మనోభావమును గ్రహించిన భర్త జవాబుకు ముమ్మడాంబిక రవంతకాలం విస్తుపోయినది.

మల్లియలు పరిచిన హంసతూలికా తల్పముపైకి తీసుకువెళతారనుకుంది. కాని అలా జరగలేదు.

"దేవీ! నీ మనోవ్యధను అర్థం చేసుకో గలను. కాని...."

".. ఏమిటి నాథా!" మధ్యలో ఖండిస్తూ భర్తను ప్రశ్నించింది ముమ్మడాంబికాదేవి.


మీ పొడుగును పెంచుకోండి !
ఇంతవరకు పొట్టివారికి గౌరవంలేదు. చూచేవారు చులకనగా చూస్తారు. పొట్టితనం ఏ కారణం వలన వున్నా భయపడ నవసరం లేదు. పొట్టిగానున్న స్త్రీలుగాని, పురుషులు గాని, 50 వయసున్నా తన పొట్టితనాన్ని 2 నుండి 10 అం॥ వరకు మా మందునువాడి పెంచుకోవచ్చు. వెల రు 66. త. ఖర్చు రు 10. గ్యారంటీ: మా మందుపూర్తికోర్సు వాడి సంతృప్తిచెందనిచో మీ డబ్బులో త. ఖ. మినహాయించి వాపసు చేయబడును.
Write for V.P.P. in English.
MEHRA CLINIC,
154, Islamabad, P. O. Khalsa College, Amritsar—143 001.



"కాకతీయ వంశంలో, వివాహమైన మూడు వసంతముల వరకు భార్యతో కలవకూడదని ఆచారం. అంతే కాదు దేవీ! ఇది మా కులదైవం కాకతీదేవి ఆన!...." బదులు చెప్పక-చెప్పక చెప్పుచున్నాడు రుద్రమదేవుడు.

రవంత భయపడి ఒక అడుగు వెనుకకు వేసినది. కాలి అందియలు వింతగా శబ్దము చేసినాయి. ఆమె కన్నుల వెంట రెండు బాష్పములు రాలినవి. జగమంతా కంపించినట్లు అనిపించినది.

"క్షమించు దేవీ! నీ మనోవేదనను అర్థం చేసుకో గలను." ఆమె వేదనను గ్రహించి ముమ్మడాంబికను హంసతూలికా తల్పముపై పరుండబెట్టి రుద్రమదేవుడు సముచితాసనముపై ఆ రాత్రంతయు కూర్చునియున్నాడు.

ఆ మొదటిరాత్రి కాళరాత్రిగా మిగిలింది.

*　　　*　　　*

లోకులకు తెలియని రహస్యం రుద్రమదేవునిలో దాగివుంది. ఆ రహస్యం కాకతీయ వంశానికి అధిపతి - తండ్రిగారు అయిన గణపతిరుద్రదేవులకు, తల్లి సోమాంబికాదేవికి తప్ప మరియొకరికి తెలియదు. మహామంత్రికి తప్ప ఎవరికీ తెలిసే అవకాశము లేదు.

ఈశుడు బడబాగ్నిని కంఠంలో వుంచినట్లు ఆ రహస్యాన్ని రుద్రమదేవుడు తన గుండెల్లో దాచుకుని మూగవేదనను అనుభవిస్తున్నాడు.

తొలిసారిగా కాకతీయ వంశాన్ని స్థాపించింది - రుద్రమదేవుని తాతగారు ప్రోల మహారాజాగారు.

వారి కులదైవం కాకతీదేవి.

తండ్రిగారయినటువంటి గణపతి రుద్ర(దేవులు)మహారాజు ఓరుగల్లులో ఒక కోట కట్టించినాడు. కోట వద్దవున్న ఏకశిలపై ఇష్టదైవము కాకతీదేవి వెలసినది. కాకతీదేవి వెలుగుటవలన ఓరుగల్లుకు ఏకశిలా నగరమని పేరు వచ్చినది.

కాకతీదేవి ఆలయంలో రత్న-వజ్ర-వైఢూర్యములును, సువర్ణాది సంపదలును లెక్కకు మిక్కిలిగా నున్నది.

ఆ ఏకశిలా నగరమే కాకతీయ ప్రభువుల రాజధాని.

క్రీస్తు శకం 1020 నుండి 1326 వరకు ఓరుగల్లును రాజధానిగా చేసుకుని తెలుగు దేశమును పాలించిన ప్రభువులు కాకతీయులు.

ప్రస్తుత చక్రవర్తులు గణపతి రుద్రదేవులు. ఆయన గొప్ప శూరుడు. దొడ్డ ప్రభువని ప్రజలు ఏక కంఠముగా అనుకుందురు. ఆయన అత్యంత సన్నిహితుడు; కుడిభుజం మహామంత్రి శివదేవయ్యా మాత్యులు.

వృద్ధవయసు సమీపించుటచే రుద్రమదేవునికి పట్టాభిషేకము చేయుట కొఱకు శివదేవయ్యా మాత్యులతో సంప్రదించు చున్నారు గణపతి రుద్రదేవులు.

* * *

తొలి రాత్రి చేదు అనుభవం ఎదురు కావటంతో శోభా విహీనమైన కృష్ణ పక్ష యామినివలె నున్నది ముమ్మడాంబికాదేవి.

"తనను హేళన చేయడానికా రాత్రి వారు అలా ప్రవర్తించారు. లేక మరియొక వారితో సంబంధము....ఛ-ఛ ! వారు అలాంటివారు కాదు. ఆ ప్రవర్తన నిక్కముగ ఆచారమే గావచ్చును. వారి ఎదుట ఎన్నెన్నో చిలిపిచర్యలు చేయాలని, ఇంకా చెప్పలేని ఎన్నెన్నో అయినా కాబోయే చక్రవర్తికి సతి కావడం కూడా నా జన్మఫలముగానే భావించాలి.' ముమ్మడాంబికాదేవి ఆలోచనలు అలా సాగుతున్నవి.

అసలు నిజము తెలిస్తే ఆమె సున్నిత మనస్సు దర్పణముగా పగిలిపోయేది. పగిలినది అతుక్కోవడం జరిగిన పని కదా !

* * *

ఆశ్రిత జన మందారుడును, ఆర్తత్రాణ పరాయణుడు అయిన రుద్రమదేవుడు మేలుజాతి అశ్వముపై ఒంటరిగా మృగయా వినోదమునకు బయలుదేరెను.

అశ్వము, అరణ్యములో ప్రయాణిస్తున్నది. అశ్వము ప్రక్కనుండి జింకల జంట వేగముగా దూసుకు వెళ్ళినవి. రుద్రమదేవుడు వెనుకకు చూసివుంటే అసలు రహస్యము తెలిసి వుండెడిది.

కాని —

రవంత ఆలస్యమయింది.





మీరు...
బనియన్లు, జెట్టీలను
కొనేటప్పుడు
టెక్స్ టామ్
గుర్తును గమనించి
కొనండి.
ఎందుకనగా...
అది చిరకాల మన్నికకు,
అందానికి ప్రసిద్ధి చెందినది.
టామ్ టెక్స్ నిట్టర్స్
తిరుపూరు - 638 602.

జాతి అశ్వం గట్టిగా సకిలించింది.

అరణ్యము మారుమ్రోగేలా ఒక ఘర్జన అతి దగ్గరగా వినబడింది.

రుద్రమదేవుడు వెనుకకు తిరిగి చూశాడు.

పైకి ఉరకడానికి సిద్ధముగావున్న పెద్దపులి.

అతను ఆలస్యం చేయలేదు.

ఒర నుండి ఖడ్గం తీశాడు.

మెరుపువేగంతో పులిపంజా ఆ ఖడ్గం మీద పడటంతో అది నేలకొరిగి పోయింది.

స్వతహాగా బలవంతుడైన రుద్రమదేవుడు ఏ ఆయుధమును ధరించకుండానే పెద్దపులిపై దాడి జరిపాడు. పులి కూడా చాల దృఢంగా వుంది.

రుద్రమదేవుని నేలపై పడవైచి తన పంజాను అతని గుడెపై తాలను నిర్ణయం మధ్యలో ఆగిపోయింది.

రివ్వున వచ్చి దాని గుండెల్లో దూసుకు పోయింది ఒక ఖడ్గం. అది గట్టిగా గాండ్రిస్తూ వెనుకకు ఒరిగి పోయింది.

పక్షులు ఒక్కసారిగా చెట్లపై నుండి కిల-కిలా రావాలు చేస్తూ ఎగిరి పోయాయి.

ఆపద సమయంలో తనను రక్షించిన ఆ సాహసి ఎవరై వుంటారు - అనుకుంటూ ప్రక్కకు చూశాడు రుద్రమదేవుడు.

ఎదురుగా చిరునవ్వుతో ఒక రాజకుమారుడు—

"ప్రాణభిక్ష పెట్టినందుకు మీ ఋణం ఎలా తీర్చుకోవలెనో అర్థము కావటం లేదు." కన్నుల వెంట ఆనంద బాష్పములు రాలుస్తూ ఆ యువకునికి అంజలి ఘటించాడు రుద్రమదేవుడు.


"అపచారం....అపచారం!....ఒక సామంత రాజుకు కాబోయే చక్రవర్తి అంజలి ఘటించటమా?" అతనుకూడ అంజలి ఘటించాడు.

"భటులతో కాక, "ఒంటరిగా వినోదానికి బయల్దేరారు. నేను మిమ్మల్ని రక్షించలేక పోయినట్లయితే...."

(మిగతా 72 వ పేజీలో చూడండి)


మీ... ఎలెక్ట్రిక్ మోటార్లను జాగ్రత్తగా కాపాడుకొనుటకు మా స్విచ్చులు, స్టార్టర్‌లనే ఉపయోగించండి.

DEX



మీరు...

మోటార్లు కొనేముందు
వాటి మీద "డీలక్సు"
గుర్తున్నదా
అని చూచి కొనండి.

ISI

IS : 3538

ఆంధ్రప్రదేశము నుంచి ఏజంట్లు మరియు
డిస్ట్రిబ్యూటర్ల దరఖాస్తు కోరబడుచున్నాము.

: వివరములకు :

Phone : 30165

**Delux Foundry**

PATEL ROAD : : COIMBATORE - 641 009

(28వ పేజీ తరువాయి)

"...... ప్రాణాపాయంలో దేవుడులా ఎవరో ఒకరు రక్షిస్తారన్నది ఆర్యోక్తి కదా!" తెలివిగా బదులు చెప్పాడు రుద్రమదేవుడు.

"మీ నామము వీరభద్ర ప్రభువులు - అవునా?" రుద్రమదేవుడు.

"అవును....చాళుక్య వీరభద్ర ప్రభువుని!' రుద్రమ దేవునికి ప్రక్కగా కూర్చుంటూ బదులిచ్చాడు.

అతని స్పర్శతో ఏదో తెలియని అనుభూతి, ఆనందం, రక్తము ఒక్కసారి వేడిగా ఉప్పొంగి నట్లనిపించింది రుద్రమదేవునికి.

అతని తీక్షణ చూపు చూస్తే అసలు రహస్యం బట్ట బయలు అవుతుందేమోనని రవంత జంకుగా వుంది రుద్రమదేవునికి.

రుద్రమదేవుని కన్నులలో ఒకానొక సారస్వత తేజ మున్నట్లు గ్రహించాడు వీరభద్రప్రభువు.

"మీరు నిజంగా తరుణి అయితే, మరింత అందంగా అగుపించే వారు. అగుపించడ మేమిటి - నిజముగా స్త్రీ లాగునే వున్నారు.'

రుద్రమదేవుని హృదయం ఒక్కసారి విలవిల లాడింది.

"మీరు....మీరు...." అర్థం కానట్లు ప్రశ్నించాడు వీరభద్రుడు.

"అవును. మీరు వూహించినట్లుగా నేను స్త్రీని.... రుద్రమదేవుడ్ని కాదు, రుద్రమదేవిని.

"ఇన్నినాళ్ళుగా మీరు పురుష వేషంలో—ఎందుకలా జరిగింది?" అర్థం కానట్లు ప్రశ్నించాడు వీరభద్రప్రభువు.

"ఏమి చేయుమందురు వీరభద్రా! మండలముల కోసం ఎన్ని విపరీతములైనా భరించాలి. మా తండ్రిగారు గణపతి రుద్రదేవులకు ఇద్దరూ మహిళా సంతానమే. రాజ్యానికి వారసులు లేరన్న చింతతో కొన్ని దినములు దుఃఖించి ఒక నిర్ణయము తీసుకొనినారు.

ఆశ్చర్యముగా వింటున్నాడు వీరభద్రప్రభువు.

వారసులు లేరన్న నెపంతో, ఇరుగు-పొరుగు రాజులు యుద్ధాలు ప్రకటిస్తారని భయపడి నన్ను ఇంతవరకు పురుష వేషంలో పెంచుతూ వచ్చారు. అన్ని విద్యలు నేర్పించారు. స్త్రీ అనే ఆలోచన నాకు ఎప్పుడూ కలుగలేదు. ఈ రహస్యము నా సోదరికికూడ తెలియదు."

"ప్రతిఘటించవలసిన విషయము. జగదేక సుందరి లాంటి మిమ్మల్ని పురుషునిగా దిద్దటం దారుణం. ఆవేశంగా బదులిచ్చాడు వీరభద్రప్రభువు.

"రాజకీయములు మిక్కిలి విచిత్రములైనవి ప్రేమ త్యాగము, దయ, కరుణ మొదలైన మానవీయ గుణములకు అవకాశము తక్కువగా నుండును. వారికి కావలసినది సుదీర్ఘ మండలములను జయించుట....కీర్తి, సింహాసనాల కోసం ఎంతటి దారుణమునైనా తల పెట్టెదరు. రాచ బ్రతుకు ఒక సుందర నరకకూపం వంటిది!"—వివరించి చెప్పింది రుద్రమదేవి.

ఈ విషయాన్ని పొద చాటునుండి మహామంత్రి శివ దేవయ్యా మాత్యులు వింటున్నారన్న నగ్నసత్యం వీరిరువురికీ తెలియదు.

* * *

రుద్రమదేవుడు 'స్త్రీ' అన్న విషయం .... పాపం! ముమ్మడాంబికాదేవికి తెలియదు. ఇంకా భర్తగానే పూజిస్తున్నది.

వీరభద్రప్రభువులూ, తన భర్త తరుచూ కలుస్తూ వుంటారు. రాజకీయ విషయాల్ని చర్చించుకుంటున్నారనుకున్నదే తప్ప. వారు ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకుంటున్నారన్న విషయం తెలియదు. ఒక్క శివదేవయ్యకు తప్ప!

గుంటూరు నాగరాజుపై యుద్ధానికి వెళ్ళినపుడు తన చేతిరక్తాన్ని రుద్రమదేవునికి వీర తిలకంగా దిద్దింది.... పిచ్చిది! విజయం సాధించాలని దీవించింది ముమ్మడాంబిక.

భర్త విజయం సాధించినారని తెలిసి మొగలిచర్లలో అఖండ అర్చనలు చేయించింది ముమ్మడాంబిక.

భర్తపై ఎంత ప్రేమ....వెర్రి ప్రేమ!!

అక్కడ రుద్రమదేవి తాతగారు నిర్మించిన ఏకవీరా దేవికి మనస్ఫూర్తిగా నమస్కరించి అర్చనలు చేసినారు.

రుద్రమదేవి ఆలోచనలుకూడ అలాగే వున్నాయి.

అందమైన ఆడదాన్ని, రాజకన్యను మోసం చేస్తున్నా నన్న విషయం గుర్తుకు వచ్చి ఎంతో బాధ పడేది రుద్రమదేవి.

నిజం చెబితే ఎక్కడ ఏ అఘాయిత్యానికి బలి అవుతుందనే మరో భయం?

తాను చెడిందిగాక ముమ్మడమనుకూడ కృంగదీస్తున్నా నన్న మనోవేదన!

ఏ వయసులో ఆ కోరికలు తీరకపోతే అడవిగాచిన వెన్నెల అవుతుంది జీవితం!

కాని —

ఈ రహస్యాన్ని ఆమెకు ఎలా తెల్పడం?

చెబితే నేరం!

ఊరకుంటే మరింత నేరం!?

తప్పదు....

సాటి స్త్రీకి ఇది చాలా అన్యాయం!!!

* * *

రేపో-మాపో మరణించేటట్లున్నారు రుద్రమదేవి తండ్రి గారు గణపతి రుద్రదేవులు. అందుకే ఆమెకు పట్టాభిషేకం నిర్ణయించారు.

పట్టాభిషేకం రోజున రుద్రమదేవిచే మూడు ప్రమాణాలు చేయించుకున్నారు తండ్రి గణపతి రుద్రదేవులు.


రుద్రమదేవి కాకతీయ సింహాసనమును అధిష్ఠించాలి. అప్పుడు ఆమె తొమ్మిదవ చక్రవర్తి (సామ్రాజ్ఞి) అవుతుంది.

ఆమె భర్తకు సింహాసనాధికారము లేదు.

ఆమె సంతానమునకు లేదు.

ఇవి ఆ మూడు ప్రమాణాలు!

ఈ ప్రమాణము రాజవైద్యులు చెన్నప్రగడ, గణపతి రుద్రదేవుని ఇతర రాణులు నారాంబ, పేరాంబ. ముమ్మడాంబికాదేవి మున్నగువారు చెంతనుండగా చేయించినారు.





ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్ వెల్

జెట్ పంపులు

రెండు స్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనోబ్లాకు, జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.
½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.




వివరములకు

Grams : "NAIDUBROS" Phone : Office :24997 Works : 22757

THE EL-P-EM INDUSTRIALS

339, Mettupalaym Road, (P. B. No. 1053) COIMBATORE-641 002.

SALES BRANCHES :-

112, Zeera, Secunderabad - 3.
13/85, Jayachamarajendra Road, Bangalore - 2.
10, Municipal Market Building, Kokkalai, Trichur-1.

మహామంత్రి శివదేవయ్యా మాత్యులుకూడ అక్కడే వున్నారు.

మరో రహస్యాన్నికూడ బయట పెట్టారు గణపతి రుద్రదేవులు.

"తన స్వార్థం కొరకు కన్నకూతురునే పురుషునిగా తయారు చేయించినానని, అన్నెం-పున్నెం ఎరుగని ముమ్మడాంబికాదేవిని కూడా మోసగించానని (రుద్రమదేవునికి భార్యగా చేయటం)' ఎంతో కృంగి పోయారు గణపతి రుద్రదేవులు.

ముమ్ముడాంబికను చేతులెత్తి నమస్కరించారు గణపతి రుద్రమదేవులు.

ఆమె కళ్ళకు నీటిపొర అడ్డు రావటంతో కనబడలేదు. తన ముద్దుల తనయ, ముద్దుల తనయుడు అయినటువంటి రుద్రమదేవిని దరికి చేరదీసి, ముమ్మడాంబికకు తగిన వరుడ్ని చూసి వివాహము చేయించమని కన్ను మూశారు కాకతీయ చక్రవర్తి గణపతి రుద్రదేవులు.

*　　　*　　　*

చక్రవర్తి మరణించారని తెలుసుకున్న సామంతరాజులు (చాళుక్య వీరభద్రప్రభువులు తప్ప) యుద్ధాన్ని ప్రకటించారు.

ఆ యుద్ధాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా వున్నారు రుద్రమదేవి, ముమ్ముడాంబికాదేవి, చాళుక్య వీరభద్ర ప్రభువులు.

సామంతరాజుల నందరినీ ఏకం చేసి, నాయకత్వం వహించాడు మహాదేవరాజు. కాకతీయ సామ్రాజ్యాన్ని కైవశం చేసుకోవాలన్న ఉద్దేశంతో.

ముమ్ముడాంబ పురుష వేషం ధరించి ఖడ్గం చేతబూని, పురుష వేషంలోవున్న రుద్రమదేవి వెంట బయలుదేరింది.

రాజవైద్యులు చెన్నాప్రగడ వారికి, మహామంత్రి శివదేవయ్యా మాత్యులకు ముమ్ముడాంబ నమస్కరించింది.

ఇద్దరు అంబికలు ముమ్ముడాంబికాదేవి, రుద్రమాంబాదేవి సమరానికి బయలుదేరారు. వీరభద్రప్రభువు కూడా వీరివెంటనే వున్నాడు.

పురుష వేషంలోవున్న ముమ్ముడాంబికాదేవి ధాటికి తట్టుకోలేక పోతున్నాడు పొరుగురాజైన మహాదేవరాజు.

మృత్యువు సమీపించింది అనుకున్నాడు.

కాని —

ఆశ్చర్యంగా అతవి కత్తి ముమ్ముడాంబికాదేవి శిరస్సుపై వున్న 'పాగా' ను నేలకు రాల్చింది.

'స్త్రీ' అని తెలుసుకుని విస్మయంతో చూస్తూండి పోయాడు మహదేవరాజు.

విజయం కాకతీయ వంశం సాధించింది.

ముమ్మడాంబిక, రుద్రమాంబిక, వీరభద్రప్రభువులు ఆనంద డోలికలలో వూగిపోతున్నారు.

పొరుగు రాజైన మహదేవరాజు, సామంత రాజైన చాళుక్య వీరభద్ర ప్రభువుల పెదతండ్రిగారి కుమారుడు. వరుసకు సోదరుడు.

*　　　*　　　*

కళ్యాణ వేదికపై ముమ్ముడాంబిక....మహదేవరాజు ఒక జంట; రుద్రమాంబిక, చాళుక్య వీరభద్ర ప్రభువు మరో జంటగా కూర్చుని యున్నారు.

ప్రజలను అదుపు చేయడం రాజభటులకుకూడ సాధ్యం కాలేదు.

"మీ ఇద్దరికి పెండ్లి చేసి నా ఋణము తీర్చుకున్నాను." రెండు కన్నీటిబొట్లు రాల్చింది రుద్రమాంబికాదేవి.

ముమ్ముడాంబిక, రుద్రమదేవి కాళ్ళకు నమస్కరించింది. ఇద్దరూ గట్టిగా కౌగిలించుకున్నారు.

ఆ నగరం చీకట్లుపై అప్పుడే ముసురుకుంటున్నాయి.

TRADEMARK
Geneva
TIRUPUR 638602

Regd. No.
A. 29259/80

మీ సంతృప్తికి ....
మేము తయారిస్తున్న ప్రత్యేకమైన రకాలు!!

* మ్యూసిక్ ఫైన్　　* జెనీవా ఫైన్
* పాయల్ ఫైన్　　* కూల్ టెక్స్ ఫైన్
* షోలె ఫైన్　　* పైలెట్ ఫైన్

: తయారించువారు :

Phone : 22891

GENEVA KNITTERS, Stans Road 1st Street, TIRUPUR - 638 602.